తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
28 జూన్ 2025
పేజీలు : 08
Follow :





## రెండురెట్లు అధికంగా నికెల్

అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఒక లీటరు నీటిలో 0.02 మిల్లీగ్రాముల మోతాదులో నికెల్ ఉంటే ఫర్వాలేదు. కాని సున్నం చెరువు చెంత ఉన్న బోర్లలో 0.038 - 0.046 అధికంగా ఉన్నట్టు వెల్లడైంది. అంటే 2 రెట్లు అధికంగా ఉన్నట్టు వెల్లడైంది. మనం తాగే నీటిలో నికెల్ ఎక్కువ ఉంటే.. చర్మ సంబంధిత వ్యాధులతో పాటు.. కాలేయం దెబ్బతిం టోంది. తద్వారా మూత్రపిండాలు దెబ్బ తింటాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అధిక ఒత్తిడికి గురై చిన్న వయసులోనే రక్తపోటుకు కూడా కారణమౌతుందని వైద్యులు చెబుతున్నారు.

## సున్నం చెరువుకు మొదటి ప్రాధాన్యం

ఇంతటి ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నం దునే హైడ్రా సున్నం చెరువు పునరుద్ధరణ కు మొదటి ప్రాధాన్యతనిచ్చింది. నగరంలో చేపడుతున్న 6 చెరువుల (మాధాపూర్లోని సున్నం చెరువు, తమ్మిడికుంట, కూకట్పల్లి నల్లచెరువు, ఉప్పల్లోని నల్లచెరువు, అంబర్పేటలోని బతుకమ్మకుంట, పాతబస్తీ లోని బమ్రుక్ నుద్దౌలా చెరువు) పునరుద్ధ రణలో సున్నం చెరువు ఉంది. శేరిలింగం పల్లి, కూకట్పల్లి మండలాల సరిహద్దులోని గుట్టల బేగంపేట, అల్లాపూర్ గ్రామాల మధ్య సున్నం చెరువు 32.60 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఈ చెరువును కాలుష్యం నుంచి కాపాడి.. మంచి నీరు నిలిచేలా దాదాపు రూ. 10కోట్లతో హైడ్రా అభివృద్ధి చేస్తోంది.

# సున్నం చెరువు నీటితో ఆరోగ్యానికి కన్నం



## నీటి ట్యాంకర్లతో కలుషిత జలాల సరఫరా

- విద్యార్థుల ప్రాణాలతో వ్యాపారుల చెలగాటం
- పీసీబీ పరిశోధనలో వెల్లడైన నిజం

**హైదరాబాద్, జూన్ 27 (జనంసాక్షి) :**
మాధాపూర్లోని సున్నం చెరువు చెంత బోర్లు వేసి.. ఆ నీటితో ప్రజల ఆరోగ్యానికి కన్నం పెడుతున్నారు ఇక్కడి నీటి వ్యాపారులు. అక్రమంగా బోర్లు వేసి.. కలుషిత జలాలతో మాధాపూర్ పరిసరాల్లో ఉన్న హాస్ట ళ్ల విద్యార్థుల భవిష్యత్తు అనారోగ్యం పాలు చేస్తున్నారు. ఐఐటీతో పాటు.. వైద్య విద్యనభ్యశించడానికి ఉత్తమ ర్యాంకులు రావాలని ఆశిస్తూ అహర్నిశలూ కష్టపడుతున్న విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. సున్నం చెరువు చెంతకు వెళ్తేనే దుర్వాసన భరించలేం. ఇలాంటి చోట బోర్లు వేసి ఆ నీటిని తాగునీటిగా మాధాపూర్ పరిసరాల్లోని విద్యా సంస్థలు, వసతి గృహాలు, హోటళ్లకు సరఫరా చేసి ప్రాణాలమీదకు తెస్తున్నారు.

**పీసీబీ ద్వరా నీటి నాణ్యత పరీక్షలు..**
ఈ చెరువును పునరుద్ధరించే క్రమంలో హైడ్రా.. ఇక్కడి భూగర్భ జలాలు ఎంతటి ప్రమాదకర స్థాయిలో ఉన్నాయో అనే అంశాన్ని పీసీబీ (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) ద్వారా పరీక్షించింది. తాగునీటిగా సరఫరా చేస్తున్న ట్యాంకర్లలోని నీటి నమూనాలపై అధ్యయనం చేయించింది. సీసం, కాడ్మియం, నికెల్ లోహాల మోతాదులు అధికంగా ఉన్నాయని ఈ పరిశోధనల్లో వెల్లడైంది. ఇవి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని పీసీబీ హెచ్చరించింది. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఉండాల్సిన మోతాదులో కాకుండా.. రెండింతలు, మూడింతలు, 12 రెట్లు అధికంగా ఉండి ప్రజల ప్రాణాలను హరిస్తున్నాయని పీసీబీ పరిశోధనల్లో వెల్లడైంది. వైద్యులు చెబుతున్నారు.

### 2 నుంచి 3 రెట్లు అధికంగా కాడ్మియం

కాడ్మియం 0.003 వరకూ ఫర్వాలేదు అని అంతర్జాతీయ ప్రమాణాలు చెబుతున్నా యి. అయితే సున్నం చెరువు పరిసరాల్లోని బోరు వాటర్లో 0.007 - 0.010 ఉన్నట్టు వెల్లడైం ది. 2-3 రెట్లు అధికం ఉంది. అధిక మొత్తం లో ఉన్న కాడ్మియం మూత్రపిండాలపై ప్రభా వం చూపుతుంది. మూత్రం ద్వారా ప్రొటీన్లు పోవడంతో ఎముకుల బలహీనతకు దారి తీస్తుంది. క్యాన్సర్ వ్యాధికి కారణమౌతుందని ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ వెల్లడించింది.

### మరగబెట్టినా వదలని కాలుష్యం

సహజంగా నీటిని మరగబెట్టి తాగండి అంటారు.. కాలుష్య సాగరాల చెంత ఉన్న బోర్ల నుంచి వచ్చే నీటిని మరగబెట్టి వినియోగించినా ప్రయోజనం లేదని వైద్యులు చెబుతున్నారు. ఇందులో శూక్ష్మ క్రిములు నశించినా.. సీసం, కాడ్మియం, నికెల్ వంటి భార లోహాలు కరగకపోగా... మరింత దగ్గరగా మారి ప్రమాదకరంగా పరిణమిస్తాయని హెచ్చరిస్తున్నారు. సున్నం చెరువు చెంతనే కాకుండా.. నగరంలోని కాలుష్య సాగరాలు, మురుగు కాలువల చెంత ఉన్న నివాస ప్రాంతాల్లోని భూగర్భ జలాలంతలెక్కా ఇదే పరిస్థితి ఉందని పీసీబీ పరిశోధనల ద్వార వెల్లడైంది. సున్నం చెరువు చెంత బోరు నీటిని తాగునీటి అవసరాలకు అమ్ముతున్నవారిపై పోలీసు కేసులు కూడా హైడ్రా పెట్టించింది.

### 12 రెట్లు అధికంగా సీసం

అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఒక లీటరు నీటిలో 0.01 మిల్లీగ్రాముల సీసం వరకూ ఉంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు. కాని సున్నం చెరువు చుట్టూ ఉన్న బోరు నీటిలో 0.073 - 0.122 ఉన్నట్టు పీసీబీ గుర్తించింది. అంటే అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఫర్వాలేదు అనుకునే స్థాయిలో 7 నుంచి 12 రెట్లు అధికంగా ఉన్నట్టు వెల్లడైంది. దీంతో పిల్లల మెదడు చురుకుతనంపై ప్రభావం చూపుతోంది. జ్ఞాపిక శక్తిని తగ్గిస్తుంది. రక్తహీనతకు కారణమవ్వడమే కాకుండా.. బాల్యం, యవ్వన దశలోనే కిడ్నీలపై ప్రభావం చూపుతుంది. రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, సంతానోత్పత్తిపైనా ప్రభావం చూపుతాయని



# స్వామి ప్రభుపాద సేవలు శ్లాఘనీయం

**జగన్నాథస్వామి రథయాత్రలో మంత్రి కొండా సురేఖ**

**హైదరాబాద్, జూన్ 27 (జనంసాక్షి) :**
జగన్నాథస్వామి రథయాత్ర మహోత్సవాన్ని ప్రపంచం నలుమూల లకు తీసుకెళ్లిన గొప్ప దృష్టిశాలి భక్తివేదాంత స్వామి ప్రభుపాద సేవలు శ్లాఘనీయం అని మంత్రి కొండా సురేఖ అన్నారు. హైదరా బాద్లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఇస్కాన్ సంస్థ నిర్వహించిన జగన్నాథస్వామి రథయాత్రలో మంత్రి సురేఖ పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో 1100 కంటే ఎక్కువ ఇస్కాన్ కేంద్రాలలో రథయాత్రలు ఘనంగా నిర్వహించబడుతుండటం హర్షణీయం. ఇస్కాన్ వారు ఇప్పటివరకు వరకు రెండు బిలియన్ల కంటే ఎక్కువ ప్రసాదం పంపిణీ చేయడం ప్రశంసానీయం. రోజూ పూరిలో,



వివిధ ప్రదేశాల్లో కూడా ప్రసాదం అందిస్తూ, భౌతికంగా, ఆధ్యాత్మికంగా సమాజాన్ని ఆధ్యాత్మిక చింతన వైపు తీసుకెళు ళ్తున్న ఇస్కాన్ వారికి మా ప్రభుత్వ సహకారం ఎప్పుడు ఉంటుంది. అలాగే ఇటీవల జరిగిన ప్రయాగ రాజ్ మహాకుంభ మేళలో ఇస్కాన్ సంస్థ చేసిన పెద్దస్థాయి సేవలు ప్రత్యేకంగా అభినందనీయం. దేశంలో సనాతన ధర్మాన్ని, మన భారతీయ సంస్కృతిని సంరక్షిస్తూ సమాజానికి ముఖ్యంగా యువతకు దిశానిర్దేశం చేస్తూ అద్భుతమైన సేవ చేస్తున్నది. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం ఇస్కాన్ సేవా కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందించడానికి కట్టుబడి ఉందని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

## నిర్మాణ్ ఆర్గనైజేషన్ చేస్తున్న సేవలు అభినందనీయం

- కోరే డాట్ ఏఐ సౌజన్యంతో రూ.20 లక్షలతో నిర్మించిన తరగతి గదుల ప్రారంభం..
- రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశీంధర్ రావు
- నిర్మాణ్ ఆర్గనైజేషన్ గ్లోబల్ హెడ్ ఆఫ్ ఇంజనీరింగ్ రాజ వర్ధన్ నల్లూరి

లోపలి పేజీలో..

## అడ్వాన్స్ పీజీ డిప్లొమా కోర్సుల పరీక్షా తేదీల ఖరారు



**ఓయూ జూన్ 27 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అడ్వాన్స్ పీజీ డిప్లొమా కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ తెలిపారు. ఈ కోర్సుల మొదటి సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్షలను వచ్చే నెల 5వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ అధికారిక వెబ్సైట్ Www. osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్.



**షాబాద్, జూన్ 27(జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్య రక్షణకు కృషి చేయాలని గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ అన్నారు. షాబాద్ మండల పరిధిలోని ఐతాబాద్ ప్రభుత్వ పాఠశాల యందు శుక్రవారం మైక్రోసాఫ్ట్ యునైటెడ్ వే హైదరాబాద్ ఎన్జీవో సంస్థ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కావలి చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేడు మనం తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యం వలన ప్రతి ఒక్కరూ అనారోగ్యాల పాలవుతున్నారని, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దని ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకుని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మైక్రోసాఫ్ట్ యునైటెడ్ వే హైదరాబాద్ వారి సహకారంతో మా ఆసుపత్రి వైద్యులు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ద్వారా కంటి పరీక్షలు, షుగర్, జ్వరం, దంత పరీక్షలు, బిపి, ఈఎన్‌టి పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నారని వాటిని మనం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐతాబాద్ మాజీ సర్పంచ్ ఎండి కాజామియా పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదయ్య, కావలి శ్రీరామ్, ఎండి బురాన్, పులిగారి రవి, ప్రవీణ్ కుమార్, మహేష్, సతీష్, గౌస్ పాషా, కుమ్మరి బాలయ్య, శేఖర్ మరియు ఎన్జీవో సంస్థ సభ్యులు, వైద్య బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం నా బాధ్యత

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ జూన్ 27 (జనంసాక్షి):** రామంతపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్‌లో నెలకొన్న సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. సైనిక్ పూరిలోని ఎమ్మెల్యే గారి నివాసంలో ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గారికి వినతి పత్రం అందజేశారు. కాలనీ ప్రధాన సమస్యలు డ్రైనేజీ వ్యవస్థ రోడ్స్ గురించి కాలనీ వాసులతో చర్చించిన ఎమ్మెల్యే బండారి. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి , వెంకట్ రావు, కృష్ణమూర్తి, బుచ్చిరెడ్డి, జగదీశ్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, ప్రభాకర్ యాదవ్, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి

- తెలంగాణ ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేసేదెప్పుడు?
- విద్యాశాఖ ముఖ్యమంత్రి వద్ద ఉన్నా "మారని విద్యావ్యవస్థ."
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్




**బోడుప్పల్ జూన్ 27 (జనంసాక్షి):** ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్‌లో పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్య పేద వారికి అందని ద్రాక్షగా మారిందని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను "అంగడి సరుకుగా" మార్చాయని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ ఫీజు,ట్యూషన్ ఫీజు, హాస్టల్ ఫీజు, బుక్స్ ఫీజులంటూ లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని, తెలంగాణలో కార్పొరేట్ శ్రీ చైతన్య, నారాయణ ఇతర విద్యాసంస్థలకి విద్యాశాఖ అధికారులు వత్తాసు పలకడం ద్వారా వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, కనీసం వాటిని నియంత్రించే చర్యలు కూడా తీసుకోవడం లేదు. విద్యాసంస్థల్లో ఎటువంటి వ్యాపార కార్యకలాపాలు చేపట్టవద్దంటూ అనేక జీవోలు ఉన్న వాటిని తుంగలో తొక్కి వారి సొంత చట్టాలను అమలు చేస్కుంటూ.. విద్యార్థులను, విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. వారి రక్తాన్ని జలగల్లా పట్టి పీడిస్తున్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కూడా పేదవాడు విద్యను కొనుక్కునే స్థానంలో ఉన్నాడు. ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసి పాలకులు చోద్యం చూస్తున్నారు, ప్రభుత్వ విద్యారంగానికి కావాల్సిన నిధులు, నియామకాలు చేపట్టకుండా, మౌలిక వసతులు కల్పించకుండా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు చట్టాలు తెచ్చినా వాటిని అమలు చేయడంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందారని, వారు ఇచ్చే కమీషన్లకు కక్కుర్తి పడి వారు చేస్తున్న ఫీజుల దోపిడీకి సహకరిస్తున్నారని అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని పుట్ట లక్ష్మణ్ హెచ్చరించారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, నాయకులు విద్యాసాగర్ , మనోహర్ , ఆదిత్య , వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చెయ్యాలి

- రామావత్ సక్రు నాయక్



**హయత్ నగర్, జూన్ 27 (జనంసాక్షి):** మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శంకర్ పల్లి మున్సిపల్స్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు రామావత్ సక్రు నాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సక్రు నాయ క్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 25వేల రూపాయలు ఇవ్వాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ పనిచేస్తు న్న కార్మికులకు కిట్లు, సబ్బులు, షాంపులు, నూనె, చీపుర్లు, బట్టలు, సాక్సులు, కుట్టుకుళ్ళు ఇవ్వాలని వారు అన్నారు. కార్మికులకు వారంతపు సెలవులు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సుధీర్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గోపాల్ రెడ్డి, బికేయంయు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జే అంజయ్య,డి అంతయ్య, చంద్రమౌళి, నగేష్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రికవరి శాతాన్ని పెంచాలి

- సుధీర్ బాబు ఐపిఎస్





**ఇబ్రహీంపట్నం, జూన్ 27 (జనంసాక్షి):** రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు శుక్రవారం ఆదిభట్ల పోలీస్ స్టేషన్ను సందర్శించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ.. దొంగతనం కేసులో రికవరీ శాతాన్ని పెంచాలని, మాదక ద్రవ్యాల కేసులో సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేయాలని, ఎన్ బి డబ్ల్యు కేసులు అన్ని త్వరగతిన పూర్తి చేయాలని, పాత కేసుల దర్యాప్తు త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులను సూచించారు. అనంతరం మంచాల మండలంలో బోడకొండ తండాలోని బోడకొండ జలపాతాన్ని సందర్శించి అధికారులకు తగు సూచనలు చేశారు.

### తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న

## కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్




**అబ్దుల్లాపూర్మెట్, జూన్ 27 (జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రజానాట్యమండలి కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని తెలంగాణ ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా సమితి డిమాండ్ చేసింది. అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని రావి నారాయణరెడ్డి కాలనీ ఫేజ్ 2లోని సిపిఐ కార్యాలయంలో జిల్లా సహాయ కార్యదర్శి ముచ్చపోతు రాము అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమా వేశానికి ముఖ్య అతిథులుగా ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మరియు జిల్లా ఇంచార్జ్ ముత్యాల యాదిరెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్ మండల సహాయ కార్యదర్శి అజ్మీర్ హర్సింగ్ నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి డి. వేణుగోపాల చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె నరసింహ మాట్లాడుతూ, ఈ నెల 30న రాష్ట్ర స్థాయి కళాకారుల సదస్సు జరుగుతుందని ప్రకటిం చారు. ఈ సదస్సులో కళాకారులకు గుర్తింపు కార్డులు, ఆరోగ్య కార్డులు జారీ చేయాలన్న డిమాండ్లతో పాటు, ఉద్యమకాలంలో పాటలు, నాటకాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన కళాకా రులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్న అభ్యర్థనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. కళాకారుల పిల్లల చదువులకు రాయితీలు, ప్రయాణ సౌకర్యాలు కల్పించాలని, క్రీడాకారుల మాదిరిగా ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రత్యేక కోటా ఇవ్వాలని ఈ సమావేశం తీర్మానించింది. ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ, ప్రజాప్రస్థానంలో ప్రతి ఉద్యమంలోనూ ప్రజా నాట్యమండలి కళాకారులు అగ్రభాగాన ఉంటారని, వారు ప్రజల మధ్య చైతన్యం కలిగించేందుకు పాటలతో, నాటకాలతో ముందుండేవారని గుర్తు చేశారు. కళాకారుల అవసర మైన వస్తువుల కోసం తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుం దని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి పగడాల మహేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు డి. భాస్కర్, కోలాట బృంద నాయకులు అడిమాయ్య, శ్రీకాంత్, సావిత్రి, మంగ, మల్లేష్ కళాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆ రోడ్డు పనులను ఆపండి

- వేం నరేందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేసిన కొలను హనుమంత రెడ్డి...



**కుత్బుల్లాపూర్ జూన్ 27 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వెన్నెలగడ్డ సెయింట్ ఆంథోని స్కూల్ నుండి వెన్న చెరువు కట్ట జీడిమెట్ల గ్రామం మీదుగా లక్ష్మీ గంగా ఎంక్లేవ్ వరకు నూతనంగా నిర్మించనున్న 60 ఫీట్ల రోడ్డు నిర్మాణంపై పునరాలోచించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమంత రెడ్డి ప్రభుత్వ సలహాదారులు నరేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతూ ఇట్టి రోడ్డు నిర్మాణంలో భారీగా ప్రజల వ్యక్తిగత ఆస్తులు నష్టపోయే విధంగా ఉందని అన్నారు. విషయంపై జిహెచ్ఎంసి అధికారులు ఇక్కడి స్థానికులకు ఇచ్చిన నోటీసులను రద్దు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుద్దనోళ్ల సంజీవరెడ్డి, రవీందర్ రెడ్డి, కౌశిక్, ఆర్గని సింగ్, రమణారెడ్డి, రాఘవేంద్రరావు, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## సమాజంలో మార్పు కోసం షార్ట్
# ఫిలిం చిత్రీకరణ అభినందనీయం

- డిఎస్పీ బాలకృష్ణారెడ్డి
- షార్ట్ ఫిలిం చిత్రీకరణకు...తోడ్పాటు
- ఏఎంసి మాజీ చైర్మన్ వినాయక గ్రూప్ అధినేత వర్త్య విఠల్ నాయక్



**తాండూరు, జూన్ 27 (జనంసాక్షి):** సమాజంలో మార్పు కోసం షార్ట్ ఫిలిం చిత్రీకరణ అభినందనీయమని డిఎస్పీ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు పట్టణం పాత కుంట ఆదర్శనగర్ శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలొ శ్రీ దత్త సాయి ప్రొడక్షన్, తాండూర్ డాన్స్ మాస్టర్ అశోక్ దర్శకత్వ పర్యవేక్షణలో రూపొందుతున్న ' ఇన్నా' అనే షార్ట్ ఫిలిం షూటింగ్ను శుక్రవారం ఆదర్శనగర్ పాతకుంట కట్ట మైసమ్మ ఆలయంలో డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి క్లాప్ కొట్టగా, వినాయక గ్రూప్ ఆఫ్ చైర్మన్,తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ కెమెరా స్విచ్ ఆన్ చేసి షూటింగ్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఎస్పి అశోక్ మాస్టర్ను అభినందిస్తూ సాధారణంగా షార్ట్ ఫిలింలు, సినిమాలు కమర్షియల్ గా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో సమాజం మార్పు కోసం ఈ షార్ట్ ఫిలిం తీయడం హర్షనియమన్నారు. షార్ట్ ఫిలింలో నటిస్తున్న వారిని యూనిట్ సభ్యులను అభినందించారు. ఈ మేరకు శాలువాలతో ప్రశంసించారు. వినాయక గ్రూప్ చైర్మన్ వర్త్యవిఠల్ నాయక్ మాట్లాడుతూ డాన్స్ మాస్టర్ అశోక్ పర్యవేక్షణలో రూపొందుతున్న ఇన్నా పేరుతో రూపొందుతున్న షార్ట్ ఫిలిం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. షార్ట్ ఫిలిం చిత్రీకరణ కోసం తన వంతు సహాయం తోడ్పాటు అందిస్తానని తెలిపారు. యూనిట్ సభ్యులు మరిన్ని మంచి అవకాశాలతో రాణించాలని ఆకాంక్షించారు. డాన్స్ మాస్టర్ అశోక్ మాట్లాడుతూ 'ఇన్నా' అనే షార్ట్ ఫిలిం నేపథ్యాన్ని వివరించారు. ప్రస్తుతం యువత సోషల్ మీడియాలో చేస్తున్న అఘాయిత్యాలు అమానవీయ సంఘటనలకు వాటి మార్పు కోసమే ఈ షార్ట్ ఫిలింను రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన అతిధులకు అశోక్ మాస్టర్ జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం జగదీష్, కెమెరా దివ్యసంజయ్, వెంకటేశం, డైలాగ్స్ అనిల్, భరత్, నటీనటులు బాలయ్య జిటిఎల్, వెన్నెల, వైష్ణవి, సరిత పవార్, విక్రమ్, సునీత, సుదిత, జీ తెలుగు హైమావతి, సాయి స్పందన, సహకారం విఠల్, కృష్ణయ్య, అంజిలప్ప, ఆలయ ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్, కోశాధికారి అంజిలయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాపయ్య, సుధాకర్, రాములు, నాగప్ప, ప్రకాశ్,ఆలయ అర్చకులు చందు స్వామి, పాల్గొన్నారు.

## గ్లోబల్ విజన్ ఆవిష్కరణను
## ప్రకటించిన సేవ్ ఎర్త్ మిషన్

**ఖైరతాబాద్, జూన్ 27 (జనంసాక్షి) :** గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌తో చరిత్ర సృష్టించిన తర్వాత సేవ్ ఎర్త్ మిషన్ అహ్మదాబాద్‌లో గ్రాండ్ గ్లోబల్ విజన్ ఆవి ష్కరణను ప్రకటించినట్లు సేవ్ ఎర్త్ మిషన్ ఇండియా చాప్టర్ అధ్యక్షుడు సందీప్ చౌదరి శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. అయన మాట్లాడుతూ ప్రపంచ వాతావరణ మేల్కొలుపును ప్రేరేపించేలా 'ఏక్ పెడ్ మా కే నామ్' బ్యానర్ కింద కేవలం 1 గంటలో 5 లక్షల కంటే ఎక్కువ చెట్లను నాటిన చారిత్రాత్మక ఘనత తర్వాత, సేవ్ ఎర్త్ మిషన్ ప్రపంచం దృష్టిని ఆక ర్షించిందని తెలిపారు. 2040 నాటికి 30 బిలియన్ చెట్లను నాటడం, ప్రపంచాన్ని నికర సున్నా కార్బన్ ఉద్గారాల వైపు నడిపించడం అనే సేవ్ ఎర్త్ మిషన్ యొక్క ప్రపంచ వ్యూహాన్ని ప్రారంభించే ఒక స్మారక సమావేశం జూలై 3న అహ్మదాబాద్‌లోని ఐకానిక్ గిఫ్ట్ సిటీ క్లబ్‌లో జరుగుతుందని తెలిపారు.

# అంగరంగ వైభవంగా జగన్నాథ రథయాత్ర

- హైదర్ నగర్ మైసమ్మ టెంపుల్ నుంచి కూకట్పల్లి మీదుగా వై జంక్షన్ వరకు
- ఇస్కాన్ దేవాలయం డైరెక్టర్ మహాశుగదాస్







**కూకట్ పల్లి, జూన్ 27(జనంసాక్షి):** హరే కృష్ణ హరే కృష్ణ.. కృష్ణ కృష్ణ హరే హరే... హరే రామ హరే రామ.. రామ రామ హరే హరే అంటు కృష్ణ భక్తులు ఆలపిస్తూ జయ జయ ధ్వనులతో పూరి జగన్నాథుని రథయాత్ర ను తలపించేల శుక్రవారం జగన్నాదుడి రథయాత్ర జరిగింది. కూకట్పల్లి ఇస్కాన్ దేవాలయం డైరెక్టర్ మహాశృగదాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్ర కన్నుల పండుగ గా జరిగింది. వివిధ దేశాల ఇస్కాన్ భక్తులతో పాటు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి రధాని లాగారు. వివిధ మటాల పెద్దలు పాల్గొని కృష్ణ భజనలు కీర్తనలు అలా పించారు.చిన్నారులు, విద్యార్థులు వివిధ వేశాధారణ లో భక్తులను ఆనందింపచేశారు. కోలాటలు నృత్యం లు చేస్తూ రధాయాత్ర హైదర్ నగర్ మహంకాళి టెంపుల్ దగ్గర నుంచి జేఎన్టీయూ వివేకానంద నగర్ కూకట్పల్లి వైజంక్షన్ వరకు ఈ రథయాత్ర పోలీస్ బందో బస్తు మధ్య ముంబై జాతీయ రహదారిలో అంగరంగ వైభవంగా జరిగింది.

## సరస్ ఆశ్రమంలో పండ్లు,
## బ్రెడ్లు పంపిణి చేసిన ప్రవీణ్ కుమార్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** తుర్కపల్లి గ్రామంలో వృద్ధాశ్రమంలో ఆర్యవైశ్య మహాసభ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు గుడాల ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా అనాధ ఆశ్రమంలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. అనాధల మధ్య జన్మదినం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మల్లేశం, రాధా,సుమంత్, శృతి, ఆశ్రమం వర్కర్లు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ తల్లి
## వార్షికోత్సవంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జూన్ 27 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని డి .పోచంపల్లి సారెగూడెంలోని బంగారు మైసమ్మ తల్లి ఆరవ వార్షికోత్సవంలో మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతుసహాయ సహకారాలు ఉంటాయన్నారు. వార్షికో త్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు అభినం దనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంధాల కమిటీ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి గ్రంథాలయ కమిటీ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి, డి పోచం పల్లి మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు నాగరాజు, సదానందం, యాదగిరి, మచ్చేంద్రరావు, కొల్లూరి మల్లేష్, శంకర్, , కే శ్రీశైలం, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## హైకోర్టు ఇచ్చిన గడువుకు ముందే
# బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

- బీసీ రిజర్వేషన్లను పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది
- ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో బిఆర్ఎస్ బిజెపి విఫలం
- జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్



**తాండూరు జూన్ 27(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ జీవో జారీ చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు ఆమోదింప చేయడం అర్హనీయమే కానీ ఈ బిల్లు కేంద్రం ప్రభుత్వం ఆమోదింప చేయకపోవడంలో రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరించడంలో బీసీలలో అనుమానాలు తలెత్తుతున్నాయి అన్నారు .సెప్టెంబర్ 30 లోపు తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు తీర్పు రావడంతో బీసీ రిజర్వేషన్ల పెంపునకు ఎటువంటి అడ్డంకి కాదని రాష్ట్ర ప్రభుత్వానికి ఈ అంశంపై చర్యలు తీసుకునేం దుకు తగిన సమయం లభించిందని రాష్ట్ర ప్రభుత్వా నికి చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచ డానికి నెలరోజుల సమయం సరిపోతుందని రిజర్వే షన్లను పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు ఎట్టి పరి స్థితుల్లో సహించరని రాజ్ కుమార్ అన్నారు. భారత రాజ్యాంగ ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వే షన్లను పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని 73 -74 వ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డి6 ప్రకారం స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లను పెంచే అధికారం రాష్ట్రానికి ఇచ్చిందన్నారు. ఇప్పటికైనా బీసీల విషయంలో రాజకీయాలు చేయకుండా చిత్తశుద్ధితో రిజర్వేషన్ల అమలుకు కార్యచరణ చేప ట్టాలని రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. అదేవి ధంగా బీసీ రిజర్వే షన్ల పెంపు అంశమై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో తెలంగాణలో ఉన్న అన్ని పార్టీలతో పాటు బిఆర్ఎస్ బిజెపి పార్టీలు విఫలం అయ్యాయని అన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో
## ఎల్ఓసి చెక్కులను పంపిణీ



**కుత్బుల్లాపూర్ జూన్ 27 (జనంసాక్షి):** నియోజకవర్గం పరిధిలోని పలువురు లబ్ధిదారులకు శుక్రవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు మూడు లక్షల 50 వేల రూపాయల విలువ గల ఎల్ఓసి చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద సహాయ సహకారాలతో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్, గాజుల రామారం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారులు టిఆర్ఎస్ నాయకులు కస్తూరి బాలరాజు, సురేందర్ రెడ్డి, కళ్లెం శ్రీనివాస్ గౌడ్, రంజాన్ పాల్గొన్నారు.

# పురుష బిసి సేన మండల అధ్యక్షుడిగా బోయ చెన్నయ్య నియామకం

- నియామక పత్రాన్ని అందజేసిన జాతీయ బీసీసేన అధ్యక్షులు బర్కే కృష్ణ





**జిల్లేడ్ చౌదరిగుడా జూన్ 28. (జనంసాక్షి):** జాతీయ బిసి సేన వికసించింది. ప్రతి గడపకు బీసీసేన తాకిందనిచెపోచు. రాష్ట్రంలో బీసీసేన వికసించింది. రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపు దిశగా అడుగులేస్తుంది. బీసీల ఆధిపత్యం చేపట్టడమే తన ధ్యేయమని బీసీ సేన కోరుతుంది.ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగుడా మండల బిసి సేన పురుష అధ్యక్షుడిగా బోయ చేన్నయ్యను నియమించారు. జాతీయ బిసి సేన అధ్యక్షుడు బర్కే కృష్ణ ఆధ్వర్యంలో నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బార్క్ కృష్ణ హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీనుయాదవ్, జిల్లేడు చౌదరి గూడ మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్, షాద్నగర్ అధ్యక్షుడు శేఖర్ అప్ప, ఆధ్వర్యంలో బోయ చేన్నయ్యను ఎన్నుకోవడం జరిగింది.బార్క్ కృష్ణ మాట్లాడుతూ , బీసీలంతా ఏకంకవలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో42 శాతం బిసిల రిజర్వేషన్లు వస్తున్నాయి కావున లోకల్ బడిలో ప్రతి గ్రామం నుంచి బీసీ బిడ్డలు ఎన్నికల్లో పాల్గొనాలని తెలిపారు. అగ్రవర్ణాలకు భయపడకుండా ఉండి మన హక్కులు సాధించుకోవాలని తెలిపారు.అదేవిదంగా ప్రతి బీసీ బిడలు ముందుకు అడుగేయాలని పేర్కొన్నారు. ఎన్ని ఇబందులు ఎదురైన మీకు అండగా ఉంటామని బారోసా కల్పించారు.అదే విదంగా సదర్ శ్రీను మాట్లాడుతూ, బీసీలను ఇప్పటికే ఆగ్రవర్ణాలు అణిచివేశారు,వారిమాటలు వినకుండా మనం అంత ఏకం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి బీసీ బిడ్డ రాజకీయం చేయాలని కోరారు. ఎవరికి ఎక్కడ ఇబంది ఏర్పడ్డ నేను ఉన్నానని పేర్కొన్నారు. జయ మాట్లాడుతూ చౌదరిగుడా మండలంలో బీసీలను ఒక్కతాటి పైకి తేవడానికి గ్రామంలో సమావేశాలు చేపడుతున్నామని తెలిపారు. నాకు తోడుగా చౌదరిగుడా బీసీ బిడ్డలు నిలుస్తున్నారని గుర్తుచేశారు. అదేవిదంగా మా సమావేశలను పోరాటాలను ప్రజల్లోకి తీస్కొనిపోతున పాత్రికేయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కత్తి షేకరప్ప జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్.ప్రధాన కార్యదర్శి సుధాకర్. దామోదర్.బీసీసేన సభ్యులు పాల్గొన్నారు.

## సిఐ భూపాల్ శ్రీధర్‌ను కలిసిన

# మున్సిపల్ కమిషనర్ వెంకటేశం



**చేవెళ్ల, జూన్ 27 (జనంసాక్షి):** చేవెళ్ల సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీధర్ భూపాల్‌ను నూతన మున్సిపల్ కమిషనర్ వెంకటేశం బాధ్యతలు తీసుకున్న సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం సిఐ భూపాల్ శ్రీధర్ కు మొక్కను అందజేశారు. నూతన కమిషనర్ వెంట మాజీ జెడ్పిటిసి మర్పల్లి కృష్ణారెడ్డి, సిబ్బంది రాఘవేందర్ ఉన్నారు.

# శ్రీరామ నగర్ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్



**హయత్ నగర్, జూన్ 27 (జనంసాక్షి):** మన్సూరాబాద్ డివిజన్ లోని శ్రీరామ నగర్ కాలనీలో ఎన్నో రోజుల నుండి తాగునీటి సమస్య ఉండడంతో 24.00 లక్షల వ్యయంతో నూతన తాగునీటి పైపులైన్ల పనుల ను కాలనీ సంక్షేమ సంఘ సభ్యుల తో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాడివిజన్ శివారు ప్రాంతాలలో దాదాపు చాలా సంవత్సరాల కాలంగా ఇబ్బందులు పడుతున్నారని మొన్న జరిగిన కౌన్సిల్ సమావేశంలోనా డివిజన్ లోని కాలనీలలో తాగునీటి సమస్య ఉందని మేయర్, జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో డివిజన్‌లోని కాలనీ వాసులకు శాశ్వత పరిష్కారాలు జరుగుతున్నాయని వారు అన్నారు. ఎన్నికల లో ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ఎన్నో సమస్యలను పరిష్కరించుకున్నందుకు సంతోషకరంగా ఉందని వారు తెలిపారు. కాలనీవాసుల సహకారం తో డివిజన్ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు రమేష్, సక్రు నాయక్, కాలనీ వాసులు గొలుసు శ్రీనివాస్ రెడ్డి, కొత్త శ్రీనివాస్ రెడ్డి, తెన్నూరు శ్రీనివాస్, సామ మహేష్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, పి.శ్రీనివాసరావు, ఉగాది అంజయ్య, ఎడవల్లి నరసయ్య, ప్రభాకర్ బిజెపి నాయకులు నక్క రాజేష్ గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, నవీన్ రావు, పాతూరి శ్రీధర్ గౌడ్, కడారి యాదగిరి యాదవ్, వెంకటరమణ గౌడ్, పాల్గొన్నారు.

## వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల

# పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

- చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకట రెడ్డి



**చేవెళ్ల, జూన్ 27 (జనంసాక్షి):** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకట రెడ్డి అన్నారు. ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని, అందువల్ల అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో ఇళ్ల ముందు వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. వర్షపు నీరు నిలువ ఉండడం వల్ల దోమలు స్వైరవిహారం చేస్తాయని, దోమలు ద్వారా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, బోదకాలు తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. జ్వరంలాంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలని తెలిపారు. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.పాఠశాలలు పున: ప్రారంభం కావడంతో పిల్లలు స్కూల్ బస్సు ఎక్కేటప్పుడు తల్లిదండ్రులు దగ్గర ఉండి బస్సు ఎక్కించాలన్నారు. వసతి గృహాలలో ఉండే విద్యార్థులు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యత వార్డెన్‌లు చూసుకో వాలని వారు తెలిపారు.

# దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం

- ఆరేళ్ల విద్యార్థినిని చిదిమేసిన టిప్పర్
- మృతి చెందిన ఒకటవ తరగతి విద్యార్థి



**కుత్బుల్లాపూర్ జూన్ 27(జనంసాక్షి):** టిప్పర్ వాహనం ఢీకొట్టి ఓ బాలుడు మృతి చెందిన సంఘటన కలచివేసింది. కళ్ళముందే తన కొడుకు మృతి చెందడాన్ని చూసి ఆ తల్లి రోదన స్థానికులను కంట తడి పెట్టించింది. శుక్రవారం దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ హృదయ విషాదకరమైన సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు ,స్థానికులు తెలిపి న. ప్రకారము ఇలా ఉన్నాయి. మల్లంపేట ఆకాష్‌లే అవుట్‌లో నివాసముండే అభిమన్యు రెడ్డి(6) మల్లంపేటలోని గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఒకటవ తరగతి చదువు తున్నాడు. ప్రతిరోజు మాదిరి గానే బాలుని తల్లి న ద్విచక్ర వాహనంపై స్కూలుకు తీసుకె ళ్తుంది. అయితే మల్లంపేట పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ జంక్షన్ వద్దకు చేరుకోగానే టిప్పర్ వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో అదుపుతప్పిన వాహనం టిప్పర్ వెను క చక్రాల కింది పడిపో వడంతో పైనుండి టిప్పర్ చక్రాలు పోవడంతో బాలుడు అక్కడి కక్కడే మృతి చెందాడు. వెంట నే తేరుకున్న బాలుడి తల్లి పరిగెత్తి బాలుని చూడగా అప్ప టికే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు దుండిగల్ పోలీసులు సంఘ టన స్థలానికి చేరుకునిప సంఘటన స్థలాన్ని పరిశీలించి స్థానికులు,మృతుడి తల్లి సమా చారం మేరకు టిప్పర్ డ్రైవర్ పై నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఆర్య వైశ్య సంఘం ఉమ్మడి శామీర్ పేట్

# మండల అధ్యక్షులుగా హరి శంకర్ ఎన్నిక



**శామీర్ పేట్ (జనంసాక్షి):** శామీర్‌పేట, మూడుచింతలపల్లి ఉమ్మడి మం డలాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా గట్టు హరిశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, ఎన్నికల అధికారి బెలిదె రమేశ్ గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చు నగేష్ కుమార్ గుప్తాలు ప్రకటించారు. జగ్గంగూడలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం సన్నిధిలో శుక్రవారం శామీర్‌పేట, మూడుచింతలపల్లి ఉమ్మడి మండలాల ఆర్యవైశ్య సంఘం ఎన్నిక హెూరాహెూరిగా జరిగింది. అధ్యక్ష పదవికి మణిగండ్ల చంద్రశేఖర్‌గుప్తా, గంగిశెట్టి గణేశ్‌బాబు గుప్తా, గట్టు హరిశంకర్‌గుప్తాలు ఉండగా పెద్దల చర్యలు, సంప్రదింపుల తర్వాత అలియాబాద్ గ్రామానికి గట్టు హరిశంకర్ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. తాను అధ్యక్షుడిగా ఏకగ్రీవం కావ డానికి సహకరించిన సభ్యులు, పెద్దలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. పూర్తి స్థాయి కమిటీని త్వరలోనే ఏర్పాటు చేస్తమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య మహాసభ, ఉమ్మడి శామీర్‌పేట మండల సంఘం అధ్యక్షులు కోపూరి విశ్వేశ్వర్ గుప్తా, మాజీ అధ్యక్షులు మణిగండ్ల కృష్ణయ్య, చందా నాగభూషనంగుప్తా, గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నాగరాజుగుప్తా, చంద్రశేఖర్‌గుప్తా, వ్యవస్థాపక సభ్యులునారాయణ, తూంకుంట యామసాని కుమారు, పాల్గొన్నారు.

## గాంధీ ప్రతిష్టన్ గాంధీ ప్రతిష్ట గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ తెలంగాణ మహిళా యువజన రాష్ట్ర అధ్యక్షురాలుగా బొమ్మ ప్రవల్లిక నియామకం

- రాష్ట్ర చైర్మన్ గున్న రాజేందర్ రేడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందజేత..
- గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపన కోసం కృషి చేస్తా.. బొమ్మ ప్రవల్లిక...



**హైదరాబాద్ ప్రతినిధి జూన్ 27(జనంసాక్షి):** గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ తెలంగాణ యువజన విభాగం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా బొమ్మ ప్రవల్లి క ను నియ మిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కలసాని సంజయ్ రెడ్డిలు హైదరాబాద్ నాంపల్లి గాంధీభవన్‌లోనీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బొమ్మ ప్రవల్లికను తెలంగాణ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ కి ప్రపం చవ్యాప్తంగా 50 లక్షలకు పైగా అభిమాన గణం ఉన్నారని ఆయన పేర్కొన్నారు. భారత దేశ స్వాతంత్రం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, గాంధీజీ దేశానికి చేసిన సేవలను ప్రపంచ, దేశ రాష్ట్రవ్యాప్తంగా చాటి చెప్పడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. గాంధీజీ ఆనాడే మహిళలకు పెద్దపీట వేశాడని మహిళ లకు 40 శాతానికి పైగా అవకాశం కల్పించిన ఘనత జాతిపిత గాంధీజీదే అని గున్న రాజేందర్ రెడ్డి గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షు లుగా నూతనంగా ఎన్నికైన బొమ్మ ప్రవల్లిక మాట్లాడుతూ. నాకు సహకరించిన పెద్దలు గున్న రాజేందర్ రెడ్డి, ప్రాణాల ప్రభాకర్ రెడ్డి, కలసాని సంజయ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, స్టేట్ కోఆర్డినేటర్, ప్రభాకర్ గాంధారి, రాష్ట్ర అధికార ప్రతినిధి, రవితేజ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్ష కార్యవర్గ సభ్యులుగా లక్కాకుల పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**పెద్దెముల్ జూన్ 27(జనంసాక్షి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను శుక్రవారం పెద్దెముల్ మండలం తింసాన్ పల్లి ,గోపాల్ పూర్,గ్రామాలలో హౌసింగ్ డిఇ కలిమొదిన్, ఎంపీడీవో రతన్ సింగ్ .హౌసింగ్ ఏఈ.అబ్దుల్ రహీం, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎండి అనిఫ్ ,గోపాల్ పూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డితో కలిసి ముగ్గు పోసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు మాట్లా డుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఆరు గ్యారెంటీల అమలులో భాగం గా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేద లైన లబ్ధిదారులందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తుందని, వెంటనే నిర్మాణాలు ప్రారంభించి తొందరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. పంచాయతీ కార్యదర్శి రషీద్ పాషా. కాంగ్రెస్ సీనియర్ రమేష్. కారోబార్ కృష్ణ. ఇందిరమ్మ కమిటీ సభ్యులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.